# ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సెక్రటరీ మోడల్ పేపర్

**సమయం: 2 గంటల 30 నిమిషాలు** **గరిష్ఠ మార్కులు: 150**

**1.** పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన హిందుస్థాన్ టర్బో ట్రైనర్ – 40 ప్రత్యేకత ఏమిటి?

1) తొలి తేలికపాటి యుద్ధ విమానం 2) తొలి స్వదేశీ యుద్ధ నౌక

3) తొలి తేలికపాటి యుద్ధ హెలికాప్టర్ 4) తొలి శిక్షణ విమానం

**2.** దేశంలో మొదటి గ్రీన్‌రైల్ కారిడార్‌ను ఏయే స్టేషన్ల మధ్య ప్రారంభించారు?

1) మహారాష్ట్రలోని బాంబే – థానే

2) తమిళనాడులోని రామేశ్వరం – మనామధురై

3) దిల్లీ – ఆగ్రా

4) ఆగ్రా – బొంబాయి

**3.** భారతదేశంలో అత్యంత వేగవంతమైన రైలు ఏది?

1) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 2) వివేక్ ఎక్స్‌ప్రెస్

3) రాజధాని ఎక్స్‌ప్రెస్ 4) గతిమాన్ ఎక్స్‌ప్రెస్

**4.** కింది వాక్యాలను పరిశీలించండి.

ఎ) బ్రిక్స్ బ్యాంక్ ప్రధాన కార్యాలయం – షాంఘై

బి) ఆసియా మౌలిక వసతుల పెట్టుబడుల బ్యాంక్ ప్రధాన కార్యాలయం బీజింగ్

పై వాక్యాల్లో సరైనవి?

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) ఎ, బి 4) ఎ, బి రెండూకాదు

**5.** ప్రపంచ పోషకాహార నివేదిక – 2016లో భారత్ స్థానం ఎంత?

1) 95 2) 114 3) 77 4) 120

**6.** 61వ ఫిలింఫేర్ అవార్డుల్లో ఉత్తమ చిత్రంగా ఎన్నికైంది ఏది?

1) బాహుబలి 2) బాజీరావ్ మస్తానీ

3) పీకూ 4) భజరంగీ బాయిజాన్

**7.** ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటారు?

1) ఏప్రిల్ 5 2) మే 3 3) జూన్ 12 4) జులై 8

**8.** 'హిట్ రిఫ్రెష్' పుస్తక రచయిత ఎవరు?

1) బిల్‌గేట్స్ 2) సత్య నాదెళ్ల 3) సుందర్ పిచాయ్ 4) చేతన్ భగత్

**9.** పార్లమెంట్ ఆమోదించిన వస్తు సేవల పన్ను (GST) కి సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లును మొదట ఏ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది?

1) అసోం 2) బిహార్ 3) ఝార్ఖండ్ 4) తెలంగాణ

**10.** తొలి క్వాంటమ్ ఉపగ్రహాన్ని ప్రయోగించిన దేశం?

1) అమెరికా 2) రష్యా 3) చైనా 4) భారత్



R-10,11,12-4-17

**11.** జాతీయ సేంద్రీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రాన్ని ఎక్కడ ఏర్పాటు చేశారు?

1) సిక్కిం 2) ఒడిశా 3) గుజరాత్ 4) ఉత్తర్ ప్రదేశ్

**12.** 2016 సంవత్సరానికి 'అబెల్ ప్రైజ్' ఎవరికి లభించింది?

1) ఆండ్రూవిల్స్ 2) నీలాబెనర్జీ 3) పీటర్ థామ్సన్ 4) సతీష్ రెడ్డి

**13.** స్వచ్ఛ భారత్ ప్రచారానికి గాంధీ కళ్లద్దాలతో వినూత్నమైన లోగోను రూపొందించింది?

1) అనంత్ 2) భాగ్యశ్రీ 3) భవ్యశ్రీ 4) జైశంకర్ మీనన్

**14.** అవినీతి వ్యతిరేక సదస్సు – 2016, మే 12న ఎక్కడ జరిగింది?

1) లండన్ 2) న్యూయార్క్ 3) వాషింగ్టన్ 4) పారిస్

**15.** న్యూక్లియర్ సప్లయర్స్ గ్రూప్ (NSG)లో ప్రస్తుత సభ్యదేశాల సంఖ్య?

1) 38 2) 48 3) 32 4) 42

**16.** లిఫ్ట్ పైకి త్వరణంతో వెళ్లేటప్పుడు అందులోని వ్యక్తి బరువు ఏ విధంగా ఉంటుంది?

1) బరువు పెరిగినట్లు ఉంటుంది 2) బరువు తగ్గినట్లు ఉంటుంది

3) బరువులో మార్పు ఉండదు 4) 1, 3

**17.** పాలను పెరుగుగా మార్చడానికి ఉపయోగపడే బ్యాక్టీరియా ఏది?

1) సయనో బ్యాక్టీరియా 2) లాక్టిక్ యాసిడ్ బ్యాక్టీరియా

3) అజటోబ్యాక్టర్ 4) రైజోబియమ్

**18.** భూమిని శుభ్రపరిచే జీవులు అని వేటిని అంటారు?

1) శైవలాలు 2) శిలీంధ్రాలు 3) ప్రోటోజోవా 4) బ్యాక్టీరియా

**19.** కిందివాటిలో రక్తం గడ్డకట్టడానికి ఉపయోగపడే విటమిన్ ఏది?

1) K 2) D 3) E 4) B12

**20.** పట్టులో ఉండే ప్రొటీన్ ఏది?

1) ఫైబ్రోసిన్ 2) హిస్టోన్ 3) సెల్యూలోజ్ 4) ట్రిప్సిన్

**21.** కిందివాటిలో విశ్వదాత?

1) A 2) B 3) AB 4) O

**22.** నీటిలో తేలే మంచు కరిగితే నీటి మట్టం...

1) పెరుగుతుంది 2) తగ్గుతుంది 3) పెరిగి, తగ్గుతుంది 4) మారదు

**23.** ఇంద్రధనస్సు ఏర్పడటానికి కారణం?

1) కాంతి విక్షేపణం 2) కాంతి వివర్తనం

3) కాంతి ధృవణం 4) సంపూర్ణాంతర పరావర్తనం

**24.** విద్యుత్ నిరోధానికి ప్రమాణాలు?

1) ఆంపియర్ 2) కులూంబ్ 3) ఓల్ట్ 4) ఓమ్

**25.** కంప్యూటర్లలో వాడే IC చిప్‌లలో ఉపయోగించేది?

1) సిలికాన్ 2) క్రోమియం 3) బంగారం 4) సీసం

**26.** కిందివారిలో కేంద్రకాన్ని కనుక్కున్నది ఎవరు?

1) థామ్సన్ 2) ఛాడ్విక్ 3) రూథర్‌ఫర్డ్ 4) బోర్

**27.** దంతవైద్యులు ఉపయోగించే దర్పణం?

1) పుటాకార 2) కుంభాకార 3) సమతల 4) స్తూపాకార

**28.** L.P.G. లో అధికంగా ఉండే వాయువు?

1) మీథేన్ 2) ఈథేన్ 3) బ్యుటేన్ 4) ఎసిటలిన్

**29.** బంగారు ఆభరణాల తయారీలో బంగారానికి కలిపే లోహం ఏది?

1) జింక్ 2) సిల్వర్ 3) రాగి 4) తగరం

**30.** మానవ శరీరంలో అధికంగా లభించే మూలకం ఏది?

1) కాల్షియం 2) ఆక్సిజన్ 3) ఇనుము 4) ఫాస్ఫరస్

**31.** క్రయోజెనిక్ సాంకేతిక పరిజ్ఞానాన్ని దేనికి ఉపయోగిస్తారు?

1) సబ్‌మెరైన్లు 2) రాకెట్లు 3) ఓడలు 4) రైలు ఇంజిన్లు

**32.** జలాంతర్గామి ఆవిష్కర్త ఎవరు?

1) గౌటింగ్ 2) జిల్లెట్ 3) కాక్స్‌టన్ 4) బుష్నెల్

**33.** అణురియాక్టర్‌లో ఇంధనంగా వాడేది?

1) యురేనియం 2) రేడియం 3) హైడ్రోజన్ 4) యురేనియం, రేడియం

**34.** కృత్రిమ ఉపగ్రహాన్ని ప్రయోగించిన మొదటి దేశం?

1) అమెరికా 2) రష్యా 3) బ్రిటన్ 4) కెనడా

**35.** భారతదేశంలో అంతరిక్ష విభాగాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1972 2) 1982 3) 1987 4) 1978

**36.** 'స్థానిక సంస్థల పితామహుడు' (Father of local self government) అని ఎవరిని పేర్కొంటారు?

1) మెట్‌కాఫ్ 2) చార్లెస్‌ఉడ్ 3) రిప్పన్ 4) కానింగ్

**37.** దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రవేశపెట్టిన తొలి రాష్ట్రం?

1) ఆంధ్రప్రదేశ్ 2) కర్ణాటక 3) పంజాబ్ 4) రాజస్థాన్

**38.** ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారిగా పంచాయతీరాజ్ వ్యవస్థను 1959 అక్టోబరులో ప్రవేశపెట్టారు. అయితే అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నదెవరు? .

1) నీలం సంజీవరెడ్డి 2) కాసు బ్రహ్మానందరెడ్డి 3) వై.వి. రెడ్డి 4) నాదెండ్ల భాస్కర్

**39.** ఏ రాష్ట్రం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు వేయడాన్ని తప్పనిసరిచేస్తూ చట్టాన్ని రూపొందించింది?

1) కేరళ 2) పశ్చిమ్ బంగ 3) గుజరాత్ 4) బిహార్

**40.** రాజ్యాంగం ప్రకారం పంచాయతీరాజ్ అంశం ఏ జాబితాలో ఉంది?

1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా 3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట అంశం

**41.** 73వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం పంచాయతీలకు ఉండాల్సిన విధులను ఏ షెడ్యూల్‌లో పొందుపరిచారు?

1) IX 2) X 3) VIII 4) XI

**42.** పంచాయతీలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించిన ప్రకరణ?

1) 249 2) 243 3) 243(B) 4) 243(I)

**43.** రద్దయిన పంచాయతీకి ఎంత వ్యవధిలోపు ఎన్నికలు నిర్వహించాలి?

1) ఒక నెల 2) రెండు నెలలు 3) ఆరు నెలలు 4) ఏడాది

**44.** 1959లో ప్రవేశ పెట్టిన పంచాయతీరాజ్ ఏ స్థాయిలో అమలవుతుంది?

1) సమితి, బ్లాక్‌స్థాయి 2) బ్లాక్, జిల్లాస్థాయి 3) సమితి, జిల్లాస్థాయి 4) గ్రామ, బ్లాక్, జిల్లాస్థాయి

**45.** 73వ రాజ్యాంగ సవరణ చట్టం ఎన్ని అంచెల పంచాయతీకి వీలు కల్పించింది?

1) 3 2) 4 3) 2 4) 1

**46.** రాజ్యాంగంలోని ఏ నిబంధన గ్రామ సభ గురించి తెలుపుతుంది?

1) 243 2) 243 (A) 3) 243 (B) 4) 243 (C)

**47.** గ్రామపంచాయతీలను రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?

1) రాష్ట్ర ప్రభుత్వం 2) కేంద్ర ప్రభుత్వం 3) గవర్నర్ 4) కలెక్టర్

**48.** 243 (B) పేర్కొనే అంశం ఏది?

1) గ్రామపంచాయతీ ఏర్పాటు 2) మండల పరిషత్ ఏర్పాటు

3) జిల్లా పరిషత్ ఏర్పాటు 4) అన్నీ

**49.** 243(B) ప్రకారం మండల పరిషత్తు మినహాయింపునకు ఉండాల్సిన జనాభా ఎంత?

1) 10 లక్షలు 2) 20 లక్షల కంటే ఎక్కువ

3) 20 లక్షల కంటే తక్కువ 4) 10 లక్షల కంటే ఎక్కువ

**50.** పంచాయతీలో రిజర్వేషన్ల గురించి తెలిపే నిబంధన ఏది?

1) 243(C) 2) 243(D) 3) 243(E) 4) 234(F)

**51.** పంచాయతీల కాలపరిమితిని అయిదేళ్లుగా పేర్కొనే ఆర్టికల్ ఏది?

1) 243E(1) 2) 243(D) 3) 243(C) 4) 243(H)

**52.** 243(G) పేర్కొనే అంశం ఏమిటి?

1) పంచాయతీ విధించే పన్నులు 2) పంచాయతీ ఎన్నికలు

3) పంచాయతీ విధులు 4) అన్నీ

**53.** కిందివారిలో జిల్లా పరిషత్‌లో సభ్యులు కానివారు?

1) జిల్లాలోని లోక్‌సభ సభ్యులు 2) మైనార్టీకి చెందిన ఓటర్లు

3) జిల్లాకు చెందిన ఎమ్మెల్యే 4) జిల్లాకు చెందిన రాజ్యసభ సభ్యుడు

**54.** ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ సర్పంచ్ పదవికి విద్యార్హతను నిర్ణయించింది?

1) రాజస్థాన్ 2) గుజరాత్ 3) మధ్యప్రదేశ్ 4) తెలంగాణ

**55.** కిందివాటిలో గ్రామ పంచాయతీ ప్రధాన విధుల్లో లేనిది?

1) తాగునీటి సరఫరా 2) పారిశుద్ధ్య నిర్వహణ

3) తక్కువ వడ్డీకి రుణాలు 4) వీధి దీపాల నిర్వహణ

**56.** జిల్లా పరిషత్ అధ్యక్షుడి ఎన్నిక ....?

1) ప్రత్యక్షం 2) పరోక్షం 3) నామినేటెడ్ 4) ఏదీకాదు

**57.** ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామసభ ఏడాదిలో ఎన్నిసార్లు సమావేశం కావాలి?

1) 2 2) 4 3) 3 4) 5

**58.** స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి కనీసం ఎన్ని సంవత్సరాల వయసు ఉండాలి?

1) 21 2) 20 3) 25 4) 30

**59.** మండల విద్యాకమిటీకి అధ్యక్షుడు ఎవరు?

1) ఎంపీడీవో 2) ఎమ్మార్వో 3) ఎంఈఓ 4) మండల పరిషత్ ఛైర్మన్

**60.** జిల్లా పరిషత్‌లోని స్థాయీ సంఘాల సంఖ్య?

1) 5 2) 4 3) 6 4) 7

**61.** బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ ఎన్ని అంచెల పంచాయతీరాజ్ విధానాన్ని సిఫారసు చేసింది?

1) 2 2) 3 3) 4 4) ఏదీకాదు

**62.** ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ ప్రధానంగా దేని గురించి నొక్కి చెప్పింది?

1) జిల్లా ప్రణాళిక 2) వికేంద్రీకరణ

3) రాష్ట్ర ప్రణాళిక 4) మెట్రోపాలిటన్ ప్రణాళిక

**63.** గ్రామీణ ప్రాంతం నుంచి నగర ప్రాంతానికి మారే ప్రాంతాలు?

1) మున్సిపల్ పంచాయతీలు 2) నగర పంచాయతీలు

3) కంటోన్మెంట్ బోర్డు 4) రూరల్ మున్సిపాలిటీలు

**64.** భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్య స్థాపనకు పునాది వేసిన యుద్ధం?

1) ప్లాసీ యుద్ధం 2) బక్సార్ యుద్ధం 3) వందవాసి యుద్ధం 4) ఏదీకాదు

**65.** భారత రాజ్యాంగాన్ని ఐరావతంతో పోల్చిన ప్రముఖుడు?

1) ఐవర్ జెన్నింగ్స్ 2) గ్రాన్‌విలే ఆస్టిన్ 3) హెచ్.వి. కామత్ 4) కె.సి. వేర్

**66.** భారత రాజ్యాంగంలోని షెడ్యూళ్ల సంఖ్య?

1) 11 2) 12 3) 13 4) 22

**67.** భారత రాజ్యాంగంలోని సమాఖ్య నమూనాను ఏ రాజ్యాంగం నుంచి గ్రహించారు?

1) ఐర్లాండ్ 2) కెనడా 3) అమెరికా 4) ఇంగ్లండ్

**68.** భారత రాజ్యాంగ ప్రవేశికలోని పదాలైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే నినాదాలతో సంబంధం కలిగి ఉన్నది?

1) అమెరికన్ విప్లవం 2) రష్యా విప్లవం 3) ఫ్రెంచి విప్లవం 4) చైనా విప్లవం

**69.** భారత రాజ్యాంగంలోని 23వ అధికరణ దేన్ని నిషేధిస్తుంది?

1) అంటరానితనం 2) మనుషులతో వ్యాపారం

3) అధిక రుసుము 4) బాలకార్మిక వ్యవస్థ

**70.** భారత రాజ్యాంగంలోని ఏ అధికరణ ప్రాథమిక విధులను ప్రస్తావిస్తుంది?

1) 49 2) 50 3) 51 4) 51(A)

**71.** కిందివాటిలో ఆదేశిక సూత్రం?

1) ఏక పౌరస్మృతి 2) పత్రికా స్వాతంత్ర్యం

3) మత స్వాతంత్ర్యం 4) చట్టసమానత

**72.** భారత రాజ్యాంగం ప్రకారం యుద్ధాన్ని లేదా శాంతిని ప్రకటించే అధికారం ఎవరికి ఉంది?

1) ప్రధానమంత్రి 2) రక్షణ మంత్రి 3) పార్లమెంటు 4) రాష్ట్రపతి

**73.** రాజ్యసభ గరిష్ఠంగా ఎన్నిరోజులపాటు ద్రవ్య బిల్లును నిలిపి ఉంచగలదు?

1) 18 2) 12 3) 14 4) 7

**74.** పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి ఎవరు అధ్యక్షత వహిస్తారు?

1) లోక్‌సభ స్పీకర్ 2) రాజ్యసభ ఛైర్మన్ 3) హోంమంత్రి 4) రాష్ట్రపతి

**75.** రాష్ట్రపతి లోక్‌సభకు ఎంతమంది ఆంగ్లో ఇండియన్ సభ్యులను నామినేట్ చేయగలరు?

1) 2 2) 14 3) 12 4) 1

**76.** 'చలో దిల్లీ' నినాదం ఇచ్చిన నేత ఎవరు?

1) జవహర్‌లాల్ నెహ్రూ 2) మహాత్మా గాంధీ 3) సుభాష్ చంద్రబోస్ 4) లాలాలజపతిరాయ్

**77.** భూదానోద్యమాన్ని ప్రారంభించిన నాయకుడు?

1) మహాత్మా గాంధీ 2) జయప్రకాశ్ నారాయణ్

3) వినోబా భావే 4) ఆచార్య కృపలానీ

**78.** భారత జాతీయ కాంగ్రెస్ సంపూర్ణ స్వరాజ్య తీర్మానాన్ని ఏ సమావేశంలో ఆమోదించింది?

1) కలకత్తా 2) కరాచీ 3) లాహోర్ 4) అలహాబాద్

**79.** భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో బ్రిటన్ ప్రధాని?

1) మౌంట్ బాటన్ 2) విన్‌స్టన్ చర్చిల్

3) రామ్‌సే మెక్ డొనాల్డ్ 4) క్లెమెంట్ అట్లీ

**80.** ఏ ఘటన సందర్భంగా జరిపిన లాఠీఛార్జ్‌లో లాలాలజపతిరాయ్ గాయపడ్డారు?

1) ఉప్పు సత్యాగ్రహం 2) శాసనోల్లంఘన

3) సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా జరిగిన పోరాటం 4) నీలిమందు పోరాటం

**81.** ఏ ఉద్యమం సందర్భంగా గాంధీజీ 'డూ ఆర్ డై' అనే నినాదం ఇచ్చారు?

1) ఖిలాఫత్ ఉద్యమం 2) సహాయనిరాకరణ

3) శాసనోల్లంఘన ఉద్యమం 4) క్విట్ ఇండియా ఉద్యమం

**82.** హింద్ స్వరాజ్ గ్రంథ రచయిత?

1) వి.డి. సావర్కర్ 2) గాంధీజీ 3) తిలక్ 4) స్వామి శ్రద్ధానంద

**83.** ఏ వైస్రాయ్ కాలంలో దేశ రాజధానిని కలకత్తా నుంచి ఢిల్లీకి మార్చారు?

1) మింటో 2) హార్డింజ్ 3) కర్జన్ 4) ఛెమ్స్‌ఫర్డ్

**84.** పాకిస్థాన్ అనే పేరును తొలిసారి ప్రతిపాదించినవారు?

1) రహమత్ అలీ 2) జిన్నా 3) మహ్మద్ ఇక్బాల్ 4) మహ్మద్ అజంఖాన్

**85.** మహారాష్ట్ర 'సోక్రటీస్'గా ఎవరిని పిలుస్తారు?

1) ఫిరోజ్ షా మెహతా
2) కె.టి. తెలాంగ్
3) ఎం.జి. రనడే
4) అగార్కర్

**86.** పేదరిక నిర్మూలనకు అధిక ప్రాధాన్యం ఇచ్చిన ప్రణాళిక ఏది?

1) 5
2) 6
3) 9
4) 10

**87.** సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన లక్ష్యం ఏమిటి?

1) పేద ప్రజలకు బీమా
2) గ్రామీణ అవస్థాపనా సౌకర్యాల కల్పన
3) మంచినీటి సౌకర్యాల కల్పన
4) ఉపాధి, ఆహార భద్రత

**88.** భూ కమతాల గరిష్ఠ పరిమితి చట్టం – 1973 సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

1) 1973, జనవరి 1
2) 1974, జనవరి 1
3) 1975, జనవరి 1
4) 1975, ఏప్రిల్ 1

**89.** భారత్‌లో పారిశ్రామిక విత్త శిఖరాగ్ర సంస్థ ఏది?

1) ICICI
2) IFCI
3) IDBI
4) RBI

**90.** ప్రణాళికా సంఘాన్ని ఎప్పుడు స్థాపించారు?

1) 1950
2) 1951
3) 1952
4) 1957

**91.** 20 అంకెల సరాసరి 100 అయితే ఆ సంఖ్యల మొత్తం ఎంత?

1) 2000
2) 3000
3) 4000
4) 5000

**92.** ఒక కిరాణా వర్తకుడు 7 నిమ్మకాయలను రూ. 2 కు కొని రూ. 1 కి 3 నిమ్మకాయల చొప్పున అమ్మితే అతడికి ఎంత శాతం లాభం వస్తుంది?

1) $20\frac{1}{2}\%$
2) $18\frac{1}{3}\%$
3) $18\frac{1}{8}\%$
4) $16\frac{2}{3}\%$

**93.** 16 మీ./సె.ను. కి.మీ./గం.లో తెలపండి.

1) 55.6 కి.మీ./గం.
2) 50 కి.మీ./గం.
3) 57.6 కి.మీ./గం.
4) 55 కి.మీ./గం.

**94.** కింది నిష్పత్తుల్లో అన్నిటికంటే తక్కువ విలువ ఉన్నది ఏది?

1) 7 : 15
2) 15 : 23
3) 17 : 25
4) 21 : 29

**95.** 1947, ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. ఆ రోజు ఏ వారం?

1) శుక్రవారం
2) గురువారం
3) మంగళవారం
4) బుధవారం

**96.** A, B ల మొత్తం వయసు 35 సంవత్సరాలు. వారి మధ్య వయసు తేడా 5 సంవత్సరాలు. ప్రస్తుతం వారి వయసులు?

1) 5, 7
2) 10, 5
3) 5, 30
4) 5, 10

**97.** FHQK ను GIRL గా రాస్తే WOMEN ను ఏ విధంగా రాస్తారు?

1) VNLOM
2) FHQKN
3) XPNFO
4) VLNDM

**98.** కింద ఇచ్చిన చిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



1) 9 2) 10 3) 11 4) 12

**99.** కింద ఇచ్చిన చిత్రంలో ఎన్ని చతురస్రాలు ఉన్నాయి?



1) 10 2) 14 3) 16 4) 12

**100.** BC, FG, JK ?

1) MN 2) LM 3) OP 4) NO

**101.** babbb–b–b–bb

1) aba 2) bba 3) bab 4) baa

**102.** కింది చిత్రంలో ప్రశ్నార్థకం స్థానంలో వచ్చే సంఖ్యను కనుక్కోండి.

| | | |
|---|---|---|
| 19 | 3 | 25 |
| 17 | 11 | 39 |
| 9 | 5 | ? |

1) 19 2) 21 3) 23 4) 25

**103.** కింది ప్రశ్నల్లో భిన్న లక్షణం ఉన్న ఐచ్ఛికాన్ని గుర్తించండి.

1) ఆంధ్రప్రదేశ్ 2) ఉత్తర్ ప్రదేశ్ 3) తమిళనాడు 4) కర్ణాటక

**104.** రాత్రి : చంద్రుడు : : పగలు : ?

1) సూర్యుడు 2) గ్రహాలు 3) నక్షత్రాలు 4) ఆకాశం

**105.** రామ్ దక్షిణంగా నడుస్తున్నాడు. 3 కి.మీ. నడిచిన తర్వాత ఎడమవైపు తిరిగాడు. తర్వాత 2 కి.మీ. నడిచి కుడివైపు తిరిగాడు. అయితే అతడు ఇప్పుడు ఏ దిక్కుకు నడుస్తున్నాడు?

1) తూర్పు 2) పడమర 3) ఉత్తరం 4) దక్షిణం

**106.** నూతన ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత పరిశీలన కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ?

1) జస్టిస్ శ్రీకృష్ణ కమిటీ 2) శివరామకృష్ణన్ కమిటీ

3) షీలాబిడే కమిటీ 4) కమలనాథన్ కమిటీ

**107.** నూతన ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి శంకుస్థాపన జరిగిన తేదీ?

1) 2014, నవంబరు 22 2) 2015, అక్టోబరు 22

3) 2015, ఆగస్టు 15 4) 2015, సెప్టెంబరు 23

www.eenadupratibha.net

**108.** నవ్యాంధ్ర రాజధాని అమరావతి నిర్మాణానికి మొదట భూమి ఇచ్చిన మహిళ ఎవరు?

1) ఎస్. స్వరాజ్యలక్ష్మి  2) కె. ఆదిలక్ష్మమ్మ

3) ఎన్. వసంతా దేవి  4) సీహెచ్. గీతారాణి

**109.** ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అత్యవసర సదుపాయాల ఏర్పాటు కోసం కేంద్రం ప్రత్యేక ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్న సెక్షన్?

1) విభజన చట్టం 95(1)  2) విభజన చట్టం 94(3)

3) విభజన చట్టం 93(4)  4) విభజన చట్టం 90

**110.** శివరామకృష్ణన్ కమిటీ ఆంధ్రప్రదేశ్ రాజధానికి సంబంధించిన నివేదికను హోంశాఖ మంత్రికి ఎప్పుడు సమర్పించింది?

1) 2014, ఆగస్టు 14  2) 2014, ఆగస్టు 31

3) 2014, ఆగస్టు 13  4) 2014, సెప్టెంబరు 3

**111.** నూతన రాజధానికి ఏ గ్రామంలో శంకుస్థాపన జరిగింది?

1) వెలగపూడి  2) ఉద్దండరాయునిపాలెం  3) తుళ్లూరు  4) వెంకటాయపాలెం

**112.** 9, 10 షెడ్యూల్‌లోని సంస్థలను, ఉద్యోగులను విభజించడానికి కేంద్రం నియమించిన కమిటీ ఏది?

1) కమలనాథన్ కమిటీ  2) షీలాబిడే కమిటీ

3) జస్టిస్ శ్రీకృష్ణ కమిటీ  4) శివరామకృష్ణన్ కమిటీ

**113.** విభజన చట్టంలో ఉద్యోగులకు సంబంధించిన నిబంధనలను ఏ భాగంలో వివరించారు?

1) 8  2) 6  3) 7  4) 9

**114.** నవ్యాంధ్రప్రదేశ్ స్థానికతను నిర్ణయించడానికి రాష్ట్రపతి గెజిటెడ్ నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ?

1) 2016, జూన్ 10  2) 2016, జులై 16

3) 2016, జూన్ 9  4) 2016, జులై 29

**115.** నూతన ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారి విధులు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ శాఖ?

1) రెవెన్యూ శాఖ (విజయవాడ)  2) వ్యవసాయ శాఖ (గుంటూరు)

3) వైద్య శాఖ (గుంటూరు)  4) మార్కెటింగ్ శాఖ (గుంటూరు)

**116.** 2015 – 16 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ మొత్తం ఎంత?

1) రూ. 1,13,049 కోట్లు  2) రూ. 1,15,500 కోట్లు

3) రూ. 1,16,400 కోట్లు  4) రూ. 1,11,349 కోట్లు

**117.** అశాస్త్రీయ రాష్ట్ర విభజన వల్ల అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో ఎంత మొత్తం రెవెన్యూలోటు ఏర్పడిందని పేర్కొన్నారు?

1) రూ. 18,400 కోట్లు  2) రూ. 14,380 కోట్లు

3) రూ. 16,200 కోట్లు  4) రూ. 12,800 కోట్లు

**118.** నూతన ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న మొత్తం సెజ్‌ల సంఖ్య?

1) 20  2) 21  3) 19  4) 18

**119.** ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో రాష్ట్ర జనాభా ఏ విధంగా ఉంది?

1) 58%  2) 52%  3) 64%  4) 62%

**120.** విభజన చట్టంలోని ఏ భాగం ఆస్తులు, అప్పుల విభజన గురించి నిర్దేశించింది?

1) 6 2) 8 3) 9 4) 7

**121.** కిందివాటిలో మహారత్న కంపెనీ కానిది?

1) కోల్ ఇండియా లిమిటెడ్

2) ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్

3) భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్

4) భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

**122.** విదేశీ మారక ద్రవ్య నియంత్రణ చట్టం (FERA) ఎప్పుడు అమల్లోకి వచ్చింది?

1) 1973 2) 1974 3) 1976 4) 1977

**123.** 14వ ఆర్థిక సంఘ ఛైర్మన్ ఎవరు?

1) విజయ్ కేల్కర్ 2) రంగరాజన్ 3) కె.సి. పంత్ 4) వై.వి. రెడ్డి

**124.** ఆదాయ పంపిణీ అసమానతలను పరిశీలించడానికి నియమించిన కమిటీ ఏది?

1) మహలనోబిస్ కమిటీ 2) పాటిల్ కమిటీ 3) ఎస్.పి. గుప్తా కమిటీ 4) రంగరాజన్ కమిటీ

**125.** మొదటి 20 సూత్రాల పథకాన్ని ఇందిరాగాంధీ ఏ సంవత్సరంలో ప్రకటించింది?

1) 1973 2) 1974 3) 1975 4) 1976

**126.** కిసాన్ కాల్ సెంటర్ నెంబర్?

1) 1441 2) 1331 3) 1551 4) 1661

**127.** ఆంధ్రప్రదేశ్‌లో ఏ రకమైన వ్యవసాయ కమతాలు ఎక్కువగా ఉన్నాయి?

1) సన్నకారు రైతు కమతాలు 2) సన్నకారు, చిన్న రైతు కమతాలు

3) చిన్న, మాధ్యమిక రైతు కమతాలు 4) పెద్ద మాధ్యమిక రైతు కమతాలు

**128.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆదాయాన్ని అంచనా వేసేది ఎవరు?

1) రాష్ట్ర ప్రణాళికా బోర్డు 2) అర్థగణాంక డైరెక్టరేట్

3) ప్రధాన విత్త కార్యదర్శి 4) కేంద్ర గణాంక శాఖ

**129.** ఆంధ్రప్రదేశ్‌లో సహకార సంఘాల వ్యవస్థీకరణ ఎన్ని అంచెల్లో ఉంది?

1) 2 2) 3 3) 4 4) 1

**130.** ఆంధ్రప్రదేశ్‌లో రైతులు సంస్థాపరమైన పరపతిని వేటి నుంచి పొందుతారు?

1) వాణిజ్య బ్యాంకులు

2) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు

3) ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకులు

4) పైవన్నీ

**131.** ఆంధ్రప్రదేశ్‌లో ఏ రంగంలో నిరుద్యోగిత ఎక్కువ?

1) అసంఘటిత రంగం (గ్రామీణ ప్రాంతం) 2) సంఘటిత రంగం (పట్టణ ప్రాంతం)

3) క్రమపద్ధతిగల పారిశ్రామిక రంగం 4) ఏదీకాదు

**132.** డ్వాక్రా పథకానికి సంబంధించి కిందివాటిలో సరైంది?

1) 1982 సెప్టెంబరులో ప్రారంభించారు

2) ఇది గ్రామీణ మహిళల పేదరిక నిర్మూలనకు కృషి చేస్తుంది.

3) మహిళల్లో వ్యవస్థాపక నైపుణ్యాలు పెంచడానికి డ్వాక్రా శిక్షణ ఇస్తుంది.

4) పైవన్నీ

**133.** కిందివాటిలో ఉపాంత రైతుల భూపరిమాణం?

1) 2.5 ఎకరాలు 2) 2.5 – 5 ఎకరాలు 3) 5 – 10 ఎకరాలు 4) ఏదీకాదు

**134.** రాష్ట్ర ప్రభుత్వం ఏ వ్యవసాయ కార్యక్రమాలపై సబ్సిడీలు ఇస్తుంది?

1) పంట మార్పిడి 2) వ్యవసాయ యంత్రాలు

3) ఎరువులు 4) పంట మార్పిడి, వ్యవసాయ యంత్రాలు

**135.** ప్రచ్ఛన్న నిరుద్యోగం ఏ రంగంలో కనిపిస్తుంది?

1) వ్యవసాయరంగం 2) పారిశ్రామిక రంగం 3) సేవారంగం 4) అన్నీ

**136.** ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్ వ్యవస్థల తీరుతెన్నులు పరిశీలించడానికి ఉన్నత అధికార సంఘాన్ని ప్రభుత్వం ఎప్పుడు ఆమోదించింది?

1) 1970 2) 1971 3) 1977 4) 1976

**137.** జిల్లా పరిషత్ స్థాయీ సంఘాలు ఎంతకాలానికి ఒకసారి సమావేశం కావాలి?

1) 2 నెలలు 2) 3 నెలలు 3) 6 నెలలు 4) 8 నెలలు

**138.** గ్రామపంచాయతీకి, ప్రభుత్వానికి మధ్య అనుసంధానకర్తగా పనిచేసేది ఎవరు?

1) సర్పంచ్ 2) పంచాయతీ కార్యదర్శి 3) ఉపసర్పంచ్ 4) వీఆర్‌వో

**139.** కిందివాటిలో స్థానిక ప్రభుత్వాలు విధించే పన్ను కానిది?

1) ఆక్ట్రాయ్ 2) ఆస్తిపన్ను 3) వృత్తిపన్ను 4) స్టాంప్ డ్యూటీ

**140.** 2001 – 02తో పోలిస్తే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని సహకార సంఘాల సంఖ్య...

1) తగ్గింది 2) పెరిగింది 3) మారలేదు 4) ఏదీకాదు

**141.** పరస్పర సహాయ సహకార చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ ఎప్పుడు ఆమోదించింది?

1) 1955 2) 1956 3) 1957 4) 1958

**142.** మొత్తం వ్యవసాయ రంగానికి అందుతున్న పరపతుల్లో సహకార సంఘాల వాటా?

1) 20% 2) 19% 3) 19.68% 4) 18.68%

**143.** విజయవాడలో సహకార బ్యాంకింగ్ వ్యవస్థ అయిన కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకును ఎప్పుడు స్థాపించారు?

1) 1917 2) 1919 3) 1918 4) 1920

**144.** వ్యవసాయ రుణాలు అందించడంలో మన దేశంలో ఆంధ్రప్రదేశ్ ఎన్నో స్థానంలో ఉంది?

1) 5 2) 4 3) 1 4) 2

**145.** నాబార్డ్ నేరుగా ఎవరికి రుణాలు ఇస్తుంది?

1) చిన్న రైతులకు 2) గ్రామ చేతిపనివారికి 3) చిన్న వ్యాపారస్తులకు 4) ఏదీకాదు

**146.** కిందివాటిలో ఫ్రెంచివారి వర్తక స్థావరం కానిది?

1) సూరత్ 2) యానాం 3) చంద్రనగర్ 4) బొంబాయి

**147.** 1857 సిపాయిల తిరుగుబాటుకు తక్షణ కారణం?

1) దత్తపుత్ర విధానం 2) సైన్య సహకార ఒప్పందాలు

3) శాశ్వత శిస్తు విధానాలు 4) ఎన్‌ఫీల్డ్ తుపాకులు

**148.** ఏ కమిటీ సిఫారసుల మేరకు 1965లో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏర్పాటు చేశారు?

1) అశోక్ మెహతా కమిటీ 2) శివరామన్ కమిటీ

3) వై.కె. అలఘ్ కమిటీ 4) ఎల్.కె. ఝా కమిటీ

**149.** 2016 జూన్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సు (WEF) ప్రకటించిన అంతర్జాతీయ మానవ వనరుల సూచీలో భారత్ స్థానం?

1) 130 2) 105 3) 30 4) 28

**150.** స్వచ్ఛ భారత్ మిషన్‌కు అనుబంధ యువత కార్యక్రమం అయిన "స్వచ్ఛసాథీ"కి ప్రచారకర్తగా ఎంపికైనవారు?

1) శ్రద్ధా కపూర్ 2) కంగనా రనౌత్ 3) దియామీర్జా 4) సోనాక్షీ సిన్హా

**సమాధానాలు**

1-4; 2-2; 3-4; 4-3; 5-2; 6-2; 7-2; 8-2; 9-1; 10-3; 11-1; 12-1; 13-1; 14-1; 15-2; 16-1; 17-2; 18-2; 19-1; 20-1; 21-4; 22-2; 23-1; 24-4; 25-1; 26-3; 27-1; 28-3; 29-3; 30-2; 31-2; 32-4; 33-1; 34-2; 35-1; 36-3; 37-4; 38-1; 39-3; 40-2; 41-4; 42-2; 43-3; 44-4; 45-1; 46-2; 47-1; 48-4; 49-3; 50-2; 51-1; 52-3; 53-2; 54-1; 55-3; 56-2; 57-2; 58-1; 59-4; 60-4; 61-2; 62-1; 63-2; 64-1; 65-3; 66-2; 67-2; 68-3; 69-2; 70-4; 71-1; 72-4; 73-3; 74-1; 75-1; 76-3; 77-3; 78-3; 79-4; 80-3; 81-4; 82-2; 83-2; 84-1; 85-3; 86-1; 87-4; 88-3; 89-3; 90-1; 91-1; 92-2; 93-3; 94-1; 95-1; 96-4; 97-3; 98-4; 99-2; 100-3; 101-1; 102-1; 103-2; 104-1; 105-4; 106-2; 107-2; 108-2; 109-2; 110-2; 111-2; 112-2; 113-1; 114-1; 115-4; 116-1; 117-3; 118-3; 119-1; 120-1; 121-3; 122-2; 123-4; 124-1; 125-3; 126-3; 127-2; 128-2; 129-2; 130-4; 131-1; 132-4; 133-1; 134-4; 135-1; 136-2; 137-1; 138-2; 139-4; 140-1; 141-1; 142-3; 143-3; 144-3; 145-4; 146-4; 147-4; 148-4; 149-2; 150-3.

**(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తిరుపతిలోని శ్రీప్రజ్ఞ కాంపిటీటివ్ స్టడీ సర్కిల్‌కు చెందిన నిపుణులు రూపొందించారు)**

www.eenadupratibha.net